'స్వచ్ఛదనం - పచ్చదనం' అందరి బాధ్యత

కురవి: అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్
- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రత్యేకాధికారులు

కురవి, ఆగస్టు 5: గ్రామాలు, పట్టణాల్లో 'స్వచ్ఛదనం– పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండలంలోని నేరడలో సోమవారం స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వం మండలానికో ప్రత్యేకాధికారిని నియమించిందన్నారు. గ్రామ స్థాయిలో కార్యదర్శి విద్య, వైద్య సంబంధిత శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనంపై విద్యార్థులతో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు తీయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలోని సేగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించి తడిచెత్త పొడి చెత్త వేరుచేయాలన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్‌ను, క్లాస్ రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. గ్రామీణ వైద్యశాలలో అందుతున్న సేవలు, రికార్డులను పరిశీలించి వైద్యాధికారి ఝాన్సీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరసింహస్వామి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, పంచాయతీ సెక్రటరీ యుగేంధర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా కురవిలో అవగాహన

తొర్రూరు: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ పాలకవర్గ ప్రతినిధులు, అధికారులు

రాలీ నిర్వహించారు. డాక్టర్ విరాజిత, కారదర్శి విజయలక్ష్మి, హెచ్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు షాపుల్లోని ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు.

మండలాలు, గ్రామాల్లో కార్యక్రమాలు

తొర్రూరు/ డోర్నకల్/ నెల్లికుదురు/ నర్సింహులపేట/కేసముద్రం/ పెద్దవంగర/ చిన్నగూడూరు/ మరిపెడ/ మహబూబాబాద్ రూరల్/ ఇనుగుర్తి/ గూడూరు/ గంగారం/ దంతాలపల్లి: జిల్లాలోని మున్సిపాలిటీల్లో చైర్మన్లు, కమిషనర్లు, మండలాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం– పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు తీసి పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పీహెచ్‌సీ, సీహెచ్‌సీల వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తొర్రూరులో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. స్వచ్ఛ తొర్రూరు దిశగా ముందుకు వెళ్లేంకు అందరూ సహకరించాలన్నారు. నెల్లికుదురులో మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఉద్యానశాఖ అధికారి జీ మరియన్న 'ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' అని ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. పెద్ద వంగరలో మండల ప్రత్యేక అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతీర్మయి ర్యాలీలో పాల్గొన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ కళాశాలలో మొక్కలు నాటారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు ఎస్పీ సుదీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. గూడూరు మండలలోని భీమునిపాదం జలపాతం వద్ద ఎఫ్‌డీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గూడూరు రేంజ్ అధికారులు పరిసరాల్లో పేరుకపోయిన చెత్త, ప్లాస్టిక్‌ను ఎఫ్‌డీవోతో సహా ఫారెస్టు అధికారులు, సిబ్బంది తొలగించారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కళావతి అన్నారు. సోమవారం పట్టణంలోని బస్తీ దవాఖాన, ఇంద్రానగర్ సబ్ సెంటర్‌లో 'పచ్చదనం– పరిశుభ్రత' పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జమాండ్లపల్లి సబ్ సెంటర్, గడ్డిగూడెం ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అధికారులతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- 'స్వచ్ఛదనం- పచ్చదనం'లో పసలేదు
- స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు
- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- ఘనంగా జడ్పీటీసీల ఆత్మీయ వీడ్కోలు..

ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీలతో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 5: కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు లబ్ధి జరిగే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హరితహార కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో అమలు చేసి రాష్ట్రంలో పచ్చదనం తీసుకొచ్చారన్నారరు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్వచ్ఛదనం– పచ్చదనం'లో పస లేదని, ప్రోగ్రాంను ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కడా మొక్కలు నాటలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించిందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందజలో ఉంటుందని లక్ష్యంతో అధిక నిధులు సమకూర్చి అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను విస్మరిస్తున్నదని తెలిపారు. కేసీఆర్ తనకు సువర్ణ అవకాశం కల్పించారని, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యే పదవులు చేసినా.. తన వినయ విధేయతకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించి మంత్రిని చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆ స్ఫూర్తిగా రాణించాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. రాజరిక వ్యవస్థలో ఎన్నిక ఉండదని, కేవలం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ప్రజలచేత ఎన్నిక కాబడే సువర్ణ అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా సరే ప్రజలకు సేవలందిస్తూ పట్టుదల, కృషితోనే ముందు సాగాలన్నారు. నిరంతరం పట్టుదలతో పని చేసినందుకు కేసీఆర్ గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, ఆ విధంగా కష్టపడి పని చేసే అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడారు. ప్రజాప్రతినిధులు ప్రజల మన్నలు పొందాలని, గ్రామాల అభివృద్ధిలో జడ్పీటీసీలు, సర్పంచ్‌ల పాత్ర ప్రధానంగా ఉంటుందన్నారు. ప్రజలకు సేవ చేసిన వారిని మరిచిపోరని, వారికి మళ్లీ అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ బిందు, జడ్పీటీసీలను ఎమ్మెల్సీలు, అధికారులు కలిసి శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, బండ వెంకటరెడ్డి, ఝాన్సీ, జ్యోతిర్మయి, ప్రియాంక, శారద, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం గొల్లచర్ల క్రాస్‌రోడ్డు వద్ద విలేకర్లతో మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో దళిత మహిళను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి కూడా లేరని, మహిళలపై జరుగుతున్న దాడులను సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఖండించడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించినట్లు తెలిపారు.

కేసీఆర్ రుణం తీర్చుకోలేనిది

జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

మాజీ సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. చిన్న వయస్సులో రాజకీయాల్లోకి వచ్చానని, జడ్పీటీసీగా ప్రజలు గెలిపించారని, అంతటితో కాకుండా కేసీఆర్ తనకు జడ్పీ చైర్‌పర్సన్ పదవి ఇవ్వడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసే మంచి అవకాశం బీఆర్ఎస్ పార్టీ తనకు కల్పించిందన్నారు. ఈ ఐదేళ్లు తనకు వచ్చిన నిధులతో సమానంగా అభివృద్ధి చేశానన్నారు. రాజకీయ జీవితంలో రోల్‌మోడల్ అయిన 'మా చిన్నమ్మ సత్యవతి రాథోడ్ ఏ స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి ఆహ్వానించి జడ్పీ చైరపర్సన్ చేసి అన్ని విధాలా సహకరించారు' అని బావోద్వేగానికి లోనయ్యారు. తనకు సహకరించిన జడ్పీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు హుండీ లెక్కింపు

కురవి, ఆగస్టు 5: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను నేడు లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవో సెలవులో ఉన్నందున పరవేక్షణకు అధికారిని పంపించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అర్జీ పెట్టారు.

నవీన్‌కు డాక్టరేట్

కురవి, ఆగస్టు 5: మండలంలోని బంచరాయితండాకు చెందిన బానోత్ నవీన్ డాక్టరేట్ పొందాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని జియాలజీ విభాగంలో ఆచార్య కున్సోత్ శ్రీను మార్గదర్శకత్వంలో తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లా తిప్పంపట్టి, సున్నంపట్టి ప్రాంతాల్లో కార్బోనైట్రైట్ అగ్నిశిలలు నుంచి లభ్యమయ్యే ఎర్త్ ఎలిమెంట్స్‌పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టా లభించింది. ఈ సందర్భంగా నవీన్‌కు ప్రొఫెసర్లు, ప్రముఖులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు డాక్టరేట్ పొందేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నవీన్ ధన్యవాదాలు తెలిపారు.

11న బోనాల పండుగ

గూడూరు, ఆగస్టు5: ఈ నెల 11న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు గూడూరు జీపీ పెద్దలు సోమవారం నిర్ణయించారు. మాజీ సర్పంచ్ నూనావత్ రమేశ్, మాజీ ఎంపీటీసీ కత్తి స్వామి మాట్లాడుతూ.. గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం వాసులు అమ్మవారికి బోనాలు సమర్పించుకోవాలని, జీపీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

పాఠశాల బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

తొర్రూరు, ఆగస్టు 5: తొర్రూరులోని ఆర్యభట్ట హైస్కూల్‌కు చెందిన బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఎస్సై కే జగదీశ్ కథనం ప్రకారం.. సోమవారం ఉదయం పాఠశాలకు చెందిన బస్సు చీకటాయపాలెంలో పిల్లలను ఎక్కించుకొని తొర్రూరుకు బయల్దేరింది. గ్రామ శివారులోకి రాగానే డ్రైవర్ బైరి సురేశ్ నిర్లక్ష్యంగా, అతివేగంగా బస్సును నడపడంతో రోడ్డు పక్కకు వెళ్తున్న తీరును చూసి పిల్లలు పెద్దగా కేకలు పెట్టడంతో సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. తిరిగి డ్రైవర్ బస్సును పాఠశాలకు తీసుకువచ్చాడు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారు. డ్రైవర్ సురేశ్ మద్యం మత్తులో ఉండడమే ఇందుకు కారణమని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బస్సును ఆర్టీఏ అధికారులు సీజ్ చేసి తొర్రూరు బస్‌డిపోకు తరలించారు. ఎంతవో జీ రామువిషయం తెలుసుకొని పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

తొర్రూరు సీఐ, ఎస్సై బదిలీ

తొర్రూరు, ఆగస్టు 5 : తొర్రూరు పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేస్తున్న టీ సంజీవ, ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కూసుమంచి జగదీశ్ బదిలీ అయ్యారు. ఖమ్మం జిల్లా కూసుమంచి సర్కిల్‌కు సీఐగా, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా బదిలీ చేస్తూ సోమవారం ఐజీ వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తొర్రూరు సీఐ, ఎస్సై పోస్టింగ్ కోసం భారీగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

విద్యా ప్రమాణాలు పెంచాలి

కేసముద్రం, ఆగస్టు 5: ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేసి విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంచాలని డీఈవో రామారావు అన్నారు. సోమవారం ఆయన కేసముద్రం స్టేషన్ హైస్కూల్, తాళ్లపూసపల్లి హైస్కూల్‌లో ఎన్ఏఎస్ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. అనంతరం డీఈవో మొక్కలు నాటి మాట్లాడారు.

నెల్లికుదురు: విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోని నైపుణ్యాలే బంగారు భవిష్యత్‌కు పునాదులు వేస్తాయని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం స్వప్న అన్నారు. సోమవారం నెల్లికుదురులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(ఎన్ఏఎస్)పై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. అనంతరం రిసోర్స్‌పర్సన్లు లింగమూర్తి, రాజు, చంద్రశేఖర్ ఈవీఎస్, గణితం, ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రిసోర్స్‌పర్సన్లు లింగమూర్తి, రాజు, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 5: జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న పీడీ, వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాస్థాయిలో నిర్వహించే క్రీడాపోటీల కోసం ఎస్‌జీఎఫ్ సెక్రటరీలను నియమించాలని ఉన్నతాధికారులు ఆదేశించారని, ఈ మేరకు జిల్లాలోని వ్యామాయ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రామారావు ప్రకటనలో తెలిపారు. అర్హులు ఈనెల 9 వరకు డీఈవవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 5: జిల్లాలో గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పీవైఎల్ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, వీరభద్రం అన్నారు. సోమవారం పీవైఎల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి మాట్లాడారు. మల్లేశ్, రాకేశ్, నాగమణి, శ్రీను, సోమయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

కొత్తగూడ, ఆగస్టు 5: మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదళ్ల రాజు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రవీంద్రకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

నెల్లికుదురు: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

7న ధర్నాను జయప్రదం చేయాలి

నెల్లికుదురు, ఆగస్టు 5: అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలి, అసమర్థ డీఈవోను తొలగించాలనే డిమాండ్లతో ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీ కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు చైతన్య ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

డీఈవోను సస్పెండ్ చేయాలి

పెద్దవంగర/ బయ్యారం: బదిలీలు, ప్రమోషన్లలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ఉపాధ్యాయులకు అన్యాయం చేసి అక్రమ డిప్యుటేషన్లు ఇస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న డీఈవోను సస్పెండ్ చేయాలని టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎర్ర వెంకన్న, కోశాధికారి కొండ నాగమల్లయ్య, బయ్యారం మండల అధ్యక్షురాలు రమనమ్మ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

తొర్రూరు, ఆగస్టు 5: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8500 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కాళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం మాట్లాడారు. చాలా మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌పై ఆధారపడి కళాశాలలకు వస్తున్నారని, ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సుమంత్, రాజేశ్, చరణ్, ప్రిన్స్, వినయ్, చందు, మహేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనధికారిక రేషనలైజేషన్ సరికాదు

నెల్లికుదురు, ఆగస్టు 5: అనధికారిక టీచర్ పోస్టుల రేషనలైజేషన్ సరైంది కాదని, దీంతో పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడిందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. సోమవారం ఆలేరు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

టీపీటీఎఫ్‌తోనే సమస్యల పరిష్కారం

నర్సింహులపేట: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్‌తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నర్సింహులపేట మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు.

8న గూడూరులో వాలీబాల్ పోటీలు

గూడూరు, ఆగస్టు 5: గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 8న పోలీస్‌స్టేషన్ ఎదుట గ్రౌండలో గ్రామీణ ప్రాంత యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్సై నగేశ్ సోమవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే కీడాకారులు పోలీస్‌స్టేషన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎస్సై సూచించారు.


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పేద కుటుంబాలకు వరం.. 'కల్యాణలక్ష్మి'

ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, ఆగస్టు 5: పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు కల్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 149 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. తొలుత రంగాపురంలో పొలంబాటలో భాగంగా విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే 3శాతం వడ్డీ తగ్గుతుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కిష్టాపురం కాలనీకి చెందిన ఎండీ నబి అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, బట్టు శ్రీనివాస్, ముదిగిరి సాంబయ్య, గండి శ్రీనివాస్, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో రవికుమార్, ఏవో వెంకన్న తదితరులు ఉన్నారు.

చిల్డ్రన్స్ హోమ్‌లో తనిఖీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 5: జిల్లాలోని బాలబాలికల రక్షణ భవనం చిల్డ్రన్ హోమ్స్‌ను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. జెజే యాక్ట్ 2022 కింద జిల్లాలో నడుస్తున్న బంజారా సేవాసమితి, ఆశ భవన్, బాలసదన్ హోమ్‌ల వసతులను పరిశీలించారు. అనంతరం హోమ్స్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంచి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

జీపీల్లో అదనపు కలెక్టర్ తనిఖీలు

గూడూరు: మండలంలోని మచ్చర్ల, సీతానగరం గ్రామాల్లో అడిషన్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యదర్శుల క్రమబద్ధీకరణలో భాగంగా కార్యదర్శులు తమ విధుల పనితీరు, రికార్డుల మెయిన్‌టేనెన్స్, పరిశుభ్రత, పల్లె పకృతివనాల నిర్వహణను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

కొత్తగూడ, ఆగస్టు 5: రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మండలంలో నేడు పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సోమవారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని, అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

శ్రీనివాస్

స